RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :01 సంచిక :01 పేజీలు : 6 ఆదివారం01 జూన్ 2025

## ఇదీ.. మా అభివృద్ధి

మన సాక్షి గొంతుక డెస్క్ ఇదీ.. మా అభివృద్ధి అంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన సోషల్ మీడియాలో వెల్లడించారు. గత రెండు మాసాల కిందట ఆయన అడవి తల్లి బాట పేరుతో కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే.ప్రధాన మంత్రి జన్ మన్(ఇది గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కేటాయించిన పథకం) ద్వారా ఈ పనులు చేపట్టినట్టు పవన్ కల్యాణ్ తన ఎక్స్‌లో వివరించారు. గిరిజనులు ఎక్కువగా ఉన్న.. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని గూడెం కొత్త వీధి మండలం, లక్కవరం నుండి చీదిగోంది వరకు ఒక కిలో మీటరు తార్రోడ్డు నిర్మించారు. ఇది 183 మంది గిరిజనులకు మేలు చేకూరుస్తుందని పవన్ వెల్లడించారు. అంతేకాకుండా.. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రహదారి అన్నది తెలియని అడవి బిడ్డలకు ఇప్పుడు మేలైన సౌకర్యం అందించామన్నారు. కాగా.. తన పోస్టులో రహదారిని ఎలా నిర్మించిందీ సచిత్ర సహితంగా పవన్ కల్యాణ్ వివరించారు.





## తెలంగాణ జాతిపితకు నోటీసులా?

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ జాతిపితకు నోటీసులు ఇవ్వడం ఏంటని ఆమె మండిపడ్డారు. కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం అంటే.. తెలంగాణ సమాజానికి ఇచ్చినట్లే అన్నారు. కేసీఆర్ మీద ఈగ వాలినా ఊరుకోము అని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు కవిత. జ్యుడీషియల్ కమిషన్ కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడాన్ని ఖండిస్తూ నిరసనకు పిలుపునిచ్చారు కవిత.జూన్ 4న మహాధర్నా చేయబోతున్నామని కవిత తెలిపారు. జూన్ 4న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద ఈ నిరసన చేపట్టనున్నట్లు ఆమె వెల్లడించారు. కేసీఆర్‌కు కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ ధర్నా కార్యక్రమం జరుగుతుందన్నారు కవిత. శనివారం సాయంత్రం నగరంలోని బంజారాహిల్స్‌లో తెలంగాణ జాగృతి సంస్థ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్సీ కవిత ప్రారంభించారు. ఇక జూన్ 4న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించబోయే మహాధర్నా కార్యక్రమ పోస్టర్ ను కవిత రిలీజ్ చేశారు. అనంతరం కేసీఆర్ కు నోటీసులా.. సిగ్గు సిగ్గు అంటూ నినాదాలు చేశారు.



## తగ్గనున్న వంటనూనెల ధరలు

మన సాక్షి గొంతుక డెస్క్ సామాన్య ప్రజలను చాలా కాలంగా ఇబ్బంది పెడుతూ వస్తున్న వంటనూనెల ధరలు ఇప్పుడు శుభవార్త చెప్పింది. వాస్తవానికి రష్యా–ఉక్రెయిన్ యుద్ధం స్టార్ట్ అయినప్పటి నుంచి సన్ ఫ్లవర్ ఆయిల్, పామ్ ఆయిల్ ధరలు విపరీతంగా పెరిన సంగతి తెలిసిందే.అయితే తాజాగా భారత ప్రభుత్వం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న ముడి వంటనూనెలపై సుంకాలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి శుక్రవారం నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో మే 30నుంచి తగ్గించిన సుంకాలు అమలులోకి వస్తాయని పేర్కొంది. దేశీయ డిమాండ్ కారణంగా దిగుమతి చేసుకుంటున్న సోయా ఆయిల్, పామ్ ఆయిల్, సన్ ఫ్లవర్ ఆయిల్ అవసరాలను తీర్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడైంది. వీటిపై దిగుమతి సుంకాన్ని కేంద్రం గతంలో ఉన్న 20 శాతం నుంచి ప్రస్తుతం 10 శాతానికి తగ్గించినట్లు ప్రకటించింది.





## మిస్ వరల్డ్ విజేత ఓపల్ సుచాట

### అంగరంగ వైభవంగా ముగిసిన ప్రపంచ సుందరిల పోటీలు

మన సాక్షి గొంతుక డెస్క్ హైదరాబాద్ నగరంలో అంగరంగ వైభవంగా సాగిన ప్రపంచ సుందరి 2025 పోటీల ముగింపు కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డిపాల్గొన్నారు.ఉత్కంఠభరితంగా సాగిన గ్రాండ్ ఫినాలెలో థాయ్‌లాండ్‌కు దేశానికి చెందిన "ఓపల్ సుచాట చుంగ్‌సీ" 72 వ ప్రపంచ సుందరి ( 2025) గా నిలిచారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల నుంచి హాజరైన ప్రతినిధుల హర్షధ్వానాల మధ్య మిస్ వరల్డ్ విజేతగా నిలిచిన ఓపల్ సుచాటకు 71వ ప్రపంచ సుందరి క్రిస్టినా పిస్కోవా కిరీట ధారణ చేశారు. ముఖ్యమంత్రి గారి సమక్షంలో మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లీ గారు ప్రపంచ సుందరి విజేతను ప్రకటించారు.

## వాట్సాప్ సేవలు బంద్

మన సాక్షి గొంతుక డెస్క్ అప్డేట్స్ కారణంగా ఓల్డ్ ఫోన్లలో మెటా వాట్సాప్ సేవలను నిలిపివేయాలని నిర్ణయం తీసుకుంది.ఆపిల్ ఫోన్ల లో ఐఫోన్ , ఐఫోన్ 6, ఐఫోన్ 6 ప్లస్, ఐఫోన్ 6, ఐఫోన్ 6%ం% ప్లస్, ఐఫోన్ ఎస్ఈ మొదటి జనరేషన్ ఫోన్‌లలో ఇకపై వాట్సాప్ పని చేయదు. అంతే కాకుండా ఆండ్రాయిడ్ విషయానికి వస్తే సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్ 4, సామ్‌సంగ్ గెలాక్సీ నోట్ 3, సోని ఎక్స్‌పేరియా జెడ్1, ఎల్‌జీ జీ 2, హువాయి అసెండ్ పీ 6, మోటో జీ ఫస్ట్ జనరేషన్, మోటరోలా రాజర్ హెచ్డీ, మోటో ఈ ఆండ్రాయిడ్ ఫోన్లలోనూ ఇకపై వాట్సాప్ సేవలు నిలిచిపోనున్నాయి.వినియోగదారుల భద్రత, మరిన్ని అప్డేట్స్ కారణంగా పలు ఫోన్లలో వాట్సాప్ సేవలు నిలిచిపోతాయని మెటా ప్రకటించింది. ఒకవేళ ఈ ఫోన్‌లో వాట్సాప్ వినియోగించాలి అనుకుంటే వినియోగదారులు తమ ఆపరేటింగ్ సిస్టమ్ లేదా ఫోన్ అప్‌గ్రేడ్ చేసుకోవాలని సూచించింది. సందేశాలు పంపుకోవాలన్నా, ఫైల్స్ పంపుకోవాలన్నా లేదా ఫోటోలు మరియు ఆడియో వీడియోలు పంపుకోవాలనుకున్నా వాట్సాప్ ఉండాల్సిందే.




RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# నూతన తాహసిల్దార్ ను కలిసిన బిజెపి నాయకులు

మన సాక్షి గొంతుక/మల్యాల బిజెపి మల్యాల మండల శాఖ ఆధ్వర్యంలో మల్యాల మండలంలో నూతనంగా తహసిల్దార్ బాధ్యతలు చేపట్టిన కే వసంత ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం. బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. మాజీ ఎంపీటీసీ సంఘని రవి. నులుగొండ సురేష్. పిల్లి రాజశేఖర్. గౌతమ్. నీలం రవి. పంబాల గంగాధర్. మిరుదొడ్డి హరీష్. పోరెడ్డి రంజిత్. కార్యకర్తలు పాల్గొన్నారు



# ఘనంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వార కల్యాణం

స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూరు, మే 31, (మనసా క్షిగొంతుక) :చిల్పూరుగుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంల శనివారం పురస్కరించుకొని శ్రీ స్వామి వారి వార కల్యాణము వేద మంత్రోచరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు. వివిధ పట్టణాలు, గ్రామాల నుండి అధిక భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యులు డాక్టర్ వేముల వెంకటేశ్వర్లు, గణగోని రమేశ్, ఈవో లక్ష్మీ ప్రసన్న, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు మరియు ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆడెపు నగేష్ శ్వేత, పింగళి మధుపాల్ రెడ్డి ప్రేమలత హన్మకొండ వాస్తవ్యుల సహకారంతో మహా అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు.




# ప్రభుత్వ నిర్ణయం ప్రాథమిక విద్యారంగానికి గొడ్డలి పెట్టు

స్టేషన్ ఘన్‌పూర్, మే 31, (మనసాక్షి గొంతుక) :ఉపాధ్యాయులను సర్దుబాటు పేరిట ఇతర పాఠశాలలకు తరలించాలనే నిర్ణయం ప్రాథమిక విద్యారంగానికి గొడ్డలి పెట్టని టిఎస్ యుటిఎఫ్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు మంగు జయప్రకాశ్ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలో జయప్రకాశ్ విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచుతూ అభ్యసనా సామర్థ్యాలను పెంపొందించాలని హుకుం జారీ చేయడం దారుణమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ఏటేటా తగ్గిపోతుందని అన్నారు. ఈ సంవత్సరం నమోదు పెంపుకోసం సమిష్టిగా కృషి చేద్దామని చెప్పిన విద్యాశాఖ అధికారులు ఏకపక్షంగా సర్దుబాటు ఉత్తర్వులు ఇవ్వడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. అధికారుల మాటలు నమ్మి, సామాజిక బాధ్యతగా వేసవి సెలవుల్లోనే విద్యార్థుల నమోదు కోసం టిఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రచార జాతాలతో క్యాంపైన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కానీ వాటిని నీరుగార్చే విధంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభం కాకుండానే, విద్యార్థుల నమోదును పట్టించుకోకుండా జూన్ 13 నాటికే సర్దుబాటు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించడం ఏమిటని అన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో తరగతి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 10 మంది లోపు ఒక ఉపాధ్యాయుడు, 11 నుండి 60 మంది వరకు ఇద్దరే ఉపాధ్యాయులు ఉండాలని ఆదేశించడం సమంజసం కాదని అన్నారు. అనేక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 60 లోపే ఉంటుందని తెలిపారు. కనీసం 40 వరకు ఇద్దరు, 41 నుండి 60 వరకు ముగ్గురు, 61 నుండి 90 వరకు నలుగురు ఉండే విధంగా నిబంధనలు సవరించాలని డిమాండ్ చేశారు. ప్రాథమిక పాఠశాలలను సహజ మరణానికి గురిచేసే ఈ సర్దుబాటు ఉత్తర్వులు %=ఎ చీశీ. 1267/ ూవతీ-×శ్రీశ్రీ%-1/ 2024 తేదీ 28.05.2025 ను, మరియు జిఒ 25 లను సవరణ కోసం కలిసొచ్చే ఉపాధ్యాయ, పౌర సంఘాలతో కలిసి ఐక్య పోరాటం చేస్తామని జయప్రకాశ్ అన్నారు.



# టిడబ్ల్యూజేఏ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా రవీందర్

స్టేషన్ ఘన్‌పూర్, మే 31, (మనసాక్షి గొంతుక) :ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టిడబ్ల్యూజేఏ) రాష్ట్ర సహాయ కార్యదర్శిగా చిల్పూరు మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన ఇస్లావత్ రవీందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం హన్మకొండ హరిత హోటల్ లో జరిగిన సంఘం 2వ రాష్ట్ర మహాసభలో జరిగిన నూతన కమిటీ ఎన్నికలో రవీందర్ ను రాష్ట్ర మహాసభ రాష్ట్ర సహాయ కార్యదర్శి గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. నాపై నమ్మకంతో భాధ్యతను అప్పగించిన పెద్దల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అసోసియేషన్స్ ను బలోపేతం చేస్తానని తెలిపారు. నా బాధ్యతకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల ప్రతినిధులకు రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు.

# జూన్ 05న సరస్వతీ మాత ఆలయ వార్షికోత్సవం

స్టేషన్ ఘన్‌పూర్, మే 31, (మనసాక్షి గొంతుక) :చిల్పూరు మండలంలోని రాజవరం శివారులోని శ్రీ సరస్వతీ మాత ఆలయం ఏడో వార్షికోత్సవాన్ని జూన్ 5 నుంచి నిర్వహిస్తున్నామని ఆలయ వ్యవస్థాపకులు రామగిరి సోమలింగం-సోమలక్ష్మి దంపతులు తెలిపారు. 5న గురువారం ఉదయం శ్రీ శారదా పరమేశ్వరికి విశేష అభిషేకాలు, మహాపూజ, శాంతి పూర్వక హవనాదులు జరుగుతాయని అన్నారు భక్తులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం లొవాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోరామచంద్రపురం గ్రామంలో మల్లారెడ్డి



నారాయణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యొక్క సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు,ఈ వైద్య శిబిరంలో దాదాపు 520 మంది పైగా పాల్గొని సద్వినియోగ పరుచుకున్నరు,గ్రామ ఫౌండేషన్ సభ్యులు ఆముదాల మల్ల రెడ్డి, బోడిగం చంద్ర రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి,ఇంద్ర రెడ్డి,లు మాట్లాడుతూ, ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ కి, ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు, రామచంద్రపురం చుట్టుపక్క గ్రామ ప్రజలువాస్విక్ ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు,ఇలాంటి కారుక్రమాలు మా గ్రామానికి మరెన్నో జరపాలని కోరారు,ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ వెంకట్ వైద్య బ ృందం 22 మంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి,ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ ఆముదాల భూపాల్ రెడ్డి,నూకల నర్సీరెడ్డి, రెడ్డి,యాకుబ్,అవినాష్,మహేంద్రవర్మ, ఉపేందర్,చంద్రమౌళి, రవీందర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, ఏఈఓ భాగ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి పెళ్లికి ఆర్థిక సాయం

మన సాక్షి గొంతుకప్రతినిధి బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన కురాము శంకరమ్మ రాములు, కూతురు కల్పన సాగర్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కానుకగా 5000ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరుశివకుమార్ గౌడ్, రేక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబాలకు ఎన్నింటికో ఆర్థిక సాయం అందించినందుకు గాను శివకుమార్ గౌడు కు గ్రామస్తులందరూ క ృతజ్ఞతలు తెలిపారు, వివాహానికి హాజరైన వారిలో పసుల శ్రీనివాస్, పిట్టల ఇస్తారి, కురాము కనకయ్య, కురాము భాస్కర్, పాతకోటి సత్యయ్య, ఖురాము రాములు, పసుల పరశురాములు ,కురామ్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# చందిప్ప శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం పై ఆరోపణలు చేసిన సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ వ్యాఖ్యలను ఖండించిన కమిటీ



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో వెలిసిన 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం పై ఆరోపణలు చేసిన శంకర్‌పల్లి మున్సిపాల్టీకి చెందిన సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ (సతీష్) వ్యాఖ్యలను ఆలయ కమిటీ సభ్యులు ఖండించారు. ఈ సందరరేగా వారు ఆలయ ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలయ గౌరవాధ్యక్షుడు సదానందం గౌడ్ మాట్లాడుతూ మే 28వ తేదీన పద్మా క్రాంతి దినపత్రికలో బుచ్చన్న విలేఖరి ప్రచురించిన చెంబెడు నీళ్లు 50 రూపాయలు, శణార్తి తెలంగాణ దినపత్రికలో ప్రవీణ్ విలేకరి ప్రచురించిన మహిళా భక్తులపై పూజారి దురుసుతనం వార్తలు నిజాలు కావని, సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ వారికి చెప్పి వార్తలు రాయించాడని మా ద ృష్టికి వచ్చిందని తెలిపారు.స్వామివారి అభిషేకానికి రూ. 201 భక్తుల వద్ద తీసుకొని రసీదు ఇస్తామని, ప్రతినెల పౌర?మి, ప్రతి సోమవారం, పండగల పర్వదినాలలో భక్తులు ఆలయానికి అధిక సంఖ్యలో వచ్చినప్పుడు అభిషేకాలను రద్దుచేసి, రూ. 50 భక్తుల వద్ద తీసుకొని రసీదు ఇచ్చి, చెంబు నీళ్లను ఇస్తామని తెలియజేశారు. అంతేకాకుండా ఆలయానికి వచ్చే వాహనాల పార్కింగ్ కొరకు గుడి దగ్గరలో ఎకరా భూమిని లీజుకు తీసుకున్నామని, ఆ భూమికి అద్దెను చెల్లిస్తున్నామని, ప్రతి వాహనానికి పార్కింగ్ రుసుము రూ. 20 రసీదు ఇస్తున్నామని పేర్కొన్నారు.ఈ సంవత్సరం 2025 ఫిబ్రవరి 5వ తేదీన పీఠాధిపతి మరకత ఆలయానికి వస్తే నరేష్ కుమార్ తన ఫోటోను ఎడిట్, మారిరేగ్ చేసి పత్రికలలో సోషల్ మీడియాలో ప్రచారం చేసుకున్నాడు. ఒక ఆలయానికి నామకరణం చేయాలన్న శాస్త్ర ప్రకారం ఏ పేరును నిర?యించాలో అధికారం పీఠాధిపతులకు వేద పండితులకు శాస్త్రాలు చదివిన శాస్త్ర పండితులకు మాత్రమే అర్హత ఉంటుంది నామకరణం నరేష్ కుమార్ శ్రీకారం చేసినాడని చెప్పుకోవడం దినపత్రికలలో ప్రచురించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఆలయానికి నామకరణం చేయాలంటే శాస్త్రాలు, వేదాలు, పంచాంగ పరిజ్ఞానం తెలిసి, చదివి ఉండాలి. మరి ఎక్కడ వేదాలు చదివాడు. నరేష్ కుమార్ ఆలయ కమిటీ సభ్యులకు సమాజానికి తెలుపాలని కోరారు పురాతన ఆలయానికి నామకరణం చేయాలంటే ఆగమశాస్త్రాలు తెలిసి ఉండాలి. నరేష్ కుమార్ కు ఆగమ శాస్త్రాలు తెలుసా అని ప్రశ్నించారు? మేము దేనికైనా రెడీగా ఉన్నాము. నరేష్ కుమార్ ఆలయాన్ని అభివ ృద్ధి చేశాను అని గొప్పలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఆలయం ఆవరణలో రిటైర్డ్ పోలీసు అధికారి సుంకర సత్యనారాయణ షెడ్డును నిర్మించారు. నరేష్ కుమార్ షెడ్డును నేనే వేయించానని బయట ప్రచారం చేసుకుంటున్నాడు.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కొత్త కమిటీ ఏర్పాటు అవుతుంది. ప్రస్తుతం నాలుగవ కమిటీ ఉన్నది. 2013 నుండి దయాకర రాజు ఆలయంలో సభ్యుడిగా ఉన్నాడు. అంతర్జాతీయ ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజును ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఆలయం తరఫున ప్రచారానికి మాత్రమే నియమించామని తెలిపారు. మొదట దయాకర రాజును ఆలయ జిల్లా చైర్మన్ గా, రాష్ట్ర చైర్మన్ గా, జాతీయ చైర్మన్ గా నియమించి ప్రచారం చేయించామని, విదేశాలలో మరకత శివాలయం ప్రాముఖ్యతను వివరించడానికి అంతర్జాతీయ ప్రచార కమిటీ చైర్మన్ గా దయాకర రాజును నియమించామని వారు పేర్కొన్నారు. దయాకర్ రాజు నిజాయితీ నిబద్దలతో కూడిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఆలయం అన్ని వైపులా సీసీ కెమెరాలు పెట్టించామని, ఈనెల అమావాస్య రోజున ఆలయానికి వచ్చిన భక్తులను ఎవ్వర్నీ కూడా ఇబ్బందులకు గురి చేయలేదని, కించపరిచలేదని దినపత్రికల్లో వచ్చిన వార్తలన్నీ పచ్చి అబద్దాలని ఆరోపించారు. వాస్తవాలు, నిజా నిజాలు తెలుసుకొని విలేకరులు వార్తలు రాయాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం01 జూన్ 2025



## హైదరాబాద్ లో నిర్వహించే రజతోత్సవ వేడుకలకు భారీగా తరలి వెళ్లిన శ్రేణులు...

మన సాక్షి గొంతుక/ తొర్రూర్ మే 31. హైదరాబాద్ జలవిహార్ లో శనివారం టీజేఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రజతోత్సవ కార్యక్రమానికి తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా %ుజీఖీ% జాతీయ కౌన్సిల్ సభ్యులు తీగల క ృషా?రెడ్డి, మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ క ృష? ప్రసాద్ గజ్జల వినోద్ రెడ్డి, నన్నపురాజు నారాయణ రాజులు సంయుక్తంగా మాట్లాడుతూ.. %ుజీఖీ% ఆవిరావించి నేటికీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ ఆధ్వర్యంలో రజతోత్సవ సంబరాలు నిర్వహించడం గర్వకారణమని,ఈ వేడుకలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి అధిక సంఖ్యలో %ుజీఖీ% సంఘానికి సంబంధించిన జర్నలిస్టులు పెద్ద ఎత్తున హాజరు జరుగుతుందని తెలిపారు తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు విరోచిత పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్ర సాధించుకున్నారని తెలంగాణ సాధించుకున్న సమయంలో కొంతమంది జర్నలిస్టులు తమ ప్రాణాలను సైతం అర్పించారని వారిని గుర్తు చేసుకొనడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బందు శ్రీధర్,సదాశివుడు, ఇమ్మడి రాంబాబు, ఎండి అమీర్,వెల్తూరి పూర? రామచందర్, దరవత్ రాజేందర్,కుక్కల క ృష?,పెందోట కిషన్ రావు, మహంకాళి వెంకటేశ్వర్లు, గట్టు నాగార్జున,మంద యాకమల్లు,మడిపెద్ది కార్తీక్, పొన్నోజు యశ్వంత్,ఎండి ఏజాస్, రెడ్డబోయిన దిలీప్,ఓరుగంటి సైదులు, తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ సీనియర్ నేత పాండవుల ఏకాంబరం అకాల మరణం పార్టీ కి తీరని లోటు..

### బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్...




మన సాక్షి గొంతుక /తొర్రూర్ మే 31.తొర్రూరు పట్టణానికి చెందిన పాండవుల ఏకాంబరం శుక్రవారం రాత్రి పదకొండు గంటల సమయంలో గుండె పోటు తో మరణించారు, వారి అకాల మరణం పార్టీ కి తీరని లోటని బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ తెలిపారు.స్థానిక బీజేపీ శ్రేణులు ఈరోజు తొర్రూరు పట్టణంలో స్థానిక శివనగర్ లో వారి పార్థీవ ధేహం పై పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది . ఈసందర్భంగా బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ.. 1992లో అయోధ్య లో జరిగిన కరసేవ లో తొర్రూరు నుండి పాల్గొన్న వారిలో పాండవుల ఏకాంబరం ఒకరని,చిన్న వయసులోనే ఆరెస్సెస్ లో చేరి జాతీయ వాద ఉద్యమం లో ప్రస్థానం ఆరంభించి కళాశాల విద్యార్థిగా ఏబీవీపిని తొర్రూరు పట్టణంలో పరిచయం చేసి అనేక విద్యార్థి ఉద్యమాలను నిర్వహించారు అని, తదనంతరం బీజేపీ లో అనేక భాద్యతలను నిర్వర్తించారు అని, తెలిపారు.ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు పడిశె రాజేంధర్,బీజేపీ జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్ జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్, అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు అలిసేరి రవిబాబు,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ , తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రవిచంద్ర సన్నిహిత కుమారుడు స్వర్గీయ అశోక్ కు ఘన నివాళులు



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక మే 31 హైదరాబాద్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన అన్నలు వద్దిరాజు కిషన్,వద్దిరాజు దేవేందర్ తదితర ప్రముఖులతో కలిసి తన స్వగ్రామం ఇనుగుర్తికి చెందిన సన్నిహితుడు సత్తూరి యాదగిరి పెద్ద కుమారుడు స్వర్గీయ అశోక్ చిత్రపటానికి పూవ్వులుచల్లి ఘనంగా నివాళులర్పించారు. అశోక్ అస్వస్థతకు గురై గత మే నెల 21న మ ృతి చెందిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా శనివారం అశోక్ దశదిన కర్మకాండ ఇనుగుర్తిలో జరిగింది ఈ కార్యానికి ఎంపీ వద్దిరాజు తన అన్నలు కిషన్, దేవేందర్, సన్నిహితులు మర్రి రంగారావు తదితర ప్రముఖులతో కలిసి హాజరై అశోక్ చిత్రపటానికి పూవ్వులుచల్లి శ్రద్ధాంజలి ఘటించారు.ఆయన తల్లిదండ్రులు యాదగిరి, సుజాత,భార్య,పిల్లలను ఎంపీ రవిచంద్ర తన సోదరులతో కలిసి ఓదార్చారు, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ప్రజా సేవకుడు స్వర్గీయ పసుపు లేటి బ్రహ్మయ్య గత సేవలు మరువలేనివి...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక మే 31 చరిత్రలో



నిలిచిపోయే వ్యక్తి అతడు చరిత్ర స ృష్టించే వ్యక్తి అతడు రాజంపేట నియోజకవర్గంలో కీర్తి ఉన్న నాయకుడు అతడు అందరికీ అందుబాటులో ఉండే నాయకుడు అతడే వయసు 6 పదులు దాటినా అభివ ృద్ధిపై పరుగులు పెట్టే పాతికేళ్ల పిల్లోడు అతడు జనహితమే ఆయన అభిమతం జనం కోసం ఆయన ఎల్లప్పుడూ సంసిద్ధం పరిచయం అక్కరలేని పేరు ఆయన పాలనలో రాజంపేట పాలనలో అభివ ృద్ధి పలుమార్లు మంత్రి వర్గం ప్రజల శ్రేయస్సు ఆయన నైజం పేదల జీవితాలను మార్చే కార్యశీలకుడు అతడు పైన దేవతల కోసం రాజధానిని నిర్మించాడు ఆ ఇంద్రుడు ఇక్కడ ప్రజల కోసం రాజంపేట అభివ ృద్ధి చేశాడు.రాష్ట్ర మాజీ మంత్రివర్యులు స్వర్గీయ పసుపులేటి బ్రహ్మయ్య నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ఇప్పటికీ చెప్పుకునే విధానం చూస్తే ఆశ్చర్యకరమని చెప్పవచ్చు.



## రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం పండ్లు పంపిణీ

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్:పట్టణానికి చెందిన రాజరాజేశ్వరి వ ృద్ధాశ్రమంలో అనన్య,విక్షిత్, మహిశివాన్,సాన్వి నిహాన్షా లు అన్నదాన కార్యక్రమంతో పాటు అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జోగు మహేందర్ మాట్లాడుతూ యువకులు,యువతులు,మేధావులు తమ పుట్టినరోజు పెళ్లిరోజు శుభ సందర్భే ఏదైనా వ ృధాగా ఖర్చులు చేయకుండా వ ృద్ధాశ్రమం లో చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనగామ పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు జోగు భాస్కర్,కర్రె రాజశేఖర్,నరేంద్ర, రంజిత్,జోగు ఉదయ్,మద్దూరి రమేష్,గుజ్జుల నాలిన్,మను తదితరులు పాల్గొన్నారు.

## లోకమాత రాణి అహల్య బాయి జయంతి ఉత్సవ కార్యక్రమం




మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:బీజేపీ పార్టీ జిల్లా కార్యాలయంలో లోకమాత రాణి అహల్య బాయి 300 సంవత్సరాల జయంతి ఉత్సవాల కార్యక్రమం ఉత్సవాల జిల్లా కన్వీనర్ తోకల ఉమారాణి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవిఎల్ఎన్ రెడ్డి మాట్లాడుతూ మహారాష్ట్రలో సాధారణ కుటుంబంలో జన్మించిన మహిళ అహల్య భాయ్ అని కొన్ని పరిణామాల మూలంగా భర్తను మామను కోల్పోయి ఒంటరి మహిళ అయిన క్రమంలో ఇండోర్ మహారాణిగా 33 సంవత్సరాలు రాజ్యపాలన చేసింది.పాలన చేసే క్రమంలో సతీసహగమనానికి వ్యతిరేకంగా మరియు మహిళలను వాణిజ్య రంగాలలో ప్రోత్సహిస్తూ మహేశ్వరం చీరలను దేశం మొత్తం ప్రసిద్ధి చెందేలా క ృషిచేసిందన్నారు. భారతదేశంలో మొగలుల దండయాత్రలో ధ్వంసమైన హిందూ దేవాలయల పునరుద్ధరణకు భక్తులకు రహదారి సౌకర్యాలు ధర్మశాలలు నెలకొల్పి సనాతన ధర్మానికి విశేషంగా క ృషి చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పజ్జూరి లక్ష్మీనరసయ్య,మహిళా నాయకురాలు మాలతి రెడ్డి,నాయకులు దేవరాయ ఎల్లయ్య,భాగాల నవీన్ రెడ్డి,రాజేష్,రవి,మహేందర్, లక్ష్మి,పావని,రాజమణి,మండల అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి

మనసాక్షి గొంతుక ప్రతినిధి లింగా రెడ్డి నక్కల నాగార్జునసాగర్ నియోజకవర్గం నిడమనూరు మండల కేంద్రంలో ఒక కోటి 56 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి.

## మంచాల ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు జోష్నా



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు జోష్నా. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ లలో పైలెట్ ప్రాజెక్టులో భాగంగా రంగారెడ్డి జిల్లా మంచాల మండల ప్రభుత్వ పాఠశాల ఎంపిక కాగా, అందులో భాగంగా శనివారం మంచాల ప్రభుత్వ పాఠశాలను సందర్శించి స్కూల్ పరిస్థితిని, ప్రస్తుత సదుపాయాలను తెలుసుకున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాందాస్, మంచాల ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ తుల్జారాం, బాలికల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూబియాన, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, సిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి


మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రెవెన్యూ సదస్సును రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంత రెడ్డి తెలిపారు. శనివారం ఇబ్రహీంపట్నంలోని ఆర్డీవో కార్యాలయంలో రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ... భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో జూన్ 3 నుంచి 23వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్టు తెలిపారు. గ్రామాలలో ప్రజలు ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ అధికారులకు ఆర్జీలను అందించి సమస్యను పరిష్కరించుకోవాలని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిఓ అనంతరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వోలు సునీత రెడ్డి, ప్రసాద్ రావు, అయ్యప్ప, సుదర్శన్ రెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష?వర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం ఆరుట్ల గ్రామంలో బైకని శ్రీకాంత్ యాదవ్ ఏర్పాటు చేసిన స్కై 5 ఫోటో స్టూడియోను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గంలో వెళ్లకుండా తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఏదైనా రంగాన్ని ఎంచుకొని ఆయా రంగాల్లో ఉన్నతంగా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్ ,గ్రామస్తులు మాద్గుల క ృష? ,మార సురేష్, ఎన్నిదుల సురేష్, వస్పరి కుమార్, దాసరమోని రమేష్, చెరుకు నర్సింహా, కంబాలపల్లి బుగ్గరాములు, దాసరమోని అశోక్ ,బైకని జంగయ్య, బైకని ఐలయ్య ,సిద్దగోని రమేష్, నూకం జంగయ్య ,బైకని అరుణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మంచాలలో గంగమ్మ పెద్దమ్మతల్లి కళ్యాణమహోత్సవం



మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల రంగారెడ్డి జిల్లా మంచాల మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘంఆధ్వర్యంలో గంగమ్మ పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షుడు వింజమురి రాంరెడ్డి ఆధ్వర్యంలో మంచాల వ్యవసాయ సహకారబ్యాంక్ చైర్మన్ హన్మంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డిని,శాలువాతోఘనంగా సన్మానించి ఘనస్వాగతం పలికారు. అనంతరం పెద్దమ్మ గంగమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మాట్లాడుతూ మంచాల మండలంలోపలు అభివ ృద్ధి పనుల కోసం ఎంపి పండ్ నుండి నావంతు సహాయం చేస్తానని,అన్నారు.గంగమ్మ పెద్దమ్మ, తల్లి కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానించిన ముదిరాజ్ సంఘం పెద్దలకు ప్రత్యేక.ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో. రాష్ట్రమహిళాకాంగ్రెస్ కార్యదర్శి గుండెమోని జయమ్మ, కాంగ్రెస్ పార్టీ మంచాలమండలం కిసాన్ సెల్అధ్యక్షుడు, మంచాల మండలం యూత్ అధ్యక్షులు ,రావులరాఘువ కావలి బుగ్గరాములుముదిరాజ్, సహకార బ్యాంక్ డైరెక్టర్ పంది రమేష్, మంచాల మండలం మాజీ కో ఆప్షన్ సభ్యుడు యండి.వాజిధ్,మాజీ సర్పంచ్ లుసుంకరి పాండరీ నాథ్ గౌడ్, కొంగర విష? వర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ లుకావలి శ్రీనివాస్ ముదిరాజ్ ,ఎద్మ.నరేందర్ రెడ్డి, రావుల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండలం అధ్యక్షులు వింజమురి ప్రేమకర్ రెడ్డి, గుండెమోని మల్లేష్ ముదిరాజ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంబాల. బుగ్గ రాములు, మాదగోని జంగయ్య గౌడ్, మంచాల గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ జెనిగె కొమురయ్య యాదవ్, గజ్జి ఐలయ్య యాదవ్ మంచాల ముదిరాజ్ సంఘం మత్స్య శాఖ అధ్యక్షులు నీళ్ల క ృష?, డైరెక్టర్లు, మంచాల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎల్ల మోని రామక ృష?, ఉపాధ్యక్షులు గుడి కమిటీ మెంబర్లు, ముదిరాజ్ సంఘం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి షాది ముబారక్ చెకుల పంపిణి కార్యక్రమం



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగా రెడ్డి నక్కలనాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణము నందు తహసీల్దార్ నిర్వహించినటువంటి"కళ్యాణలక్ష్మి–షాది ముబారక్ చెక్కుల పంపిణీ మరియు ఇందిరమ్మ ఇండ్ల పట్టా పంపిణీ"కార్యక్రమంలో లబ్ధిదారులు,రెవెన్యూ అధికారులు,మండల నాయకులతో కలిసి పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి